సీఎం సొంత వ్యవహారంగా ట్రిపుల్ ఆర్!

గోప్యంగా దక్షిణ భాగం అలైన్‌మెంట్

- ఎంపిక చేసిన వారికే సమావేశాల్లో ఎంట్రీ!
- సలహాదారులు, కన్సల్టెంట్లు, ఐఏఎస్‌లకే ప్రవేశం
- ఇంజినీర్ల సైడ్‌లైన్.. ఆర్‌అండ్‌బీకి సమాచారమే లేదు
- రహస్య మంతనాలపై సర్వత్రా సందేహాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (నమస్తే తెలంగాణ): ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం డిజైన్ల తయారీలో ప్రభుత్వ వైఖరి ఆది నుంచి సందేహాలకు తావిస్తున్నది. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ రూపకల్పన ముఖ్యమంత్రితోపాటు ఆయన ఎంపికచేసుకున్న కొద్దిమంది సలహాదారులు, కన్సల్టెంట్ల మధ్య, ఓ క్లోజ్డ్ రూమ్‌లో జరగడం అనుమానాలకు తావిస్తున్నది. ప్రజా ప్రయోజనాల కోసమే చేపడుతున్నట్లు చెబుతున్న ఈ ప్రాజెక్టులో సంబంధిత విభాగం అధికారులకే చోటు కల్పించకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై సందేహాలను రేకెత్తిస్తున్నది. ఇది ముఖ్యమంత్రి సొంత వ్యవహారంలా మారిపోయిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రంలో రోడ్లు, భవనాల నిర్మాణానికి నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే ఆర్‌అండ్‌బీ శాఖను ట్రిపుల్ ఆర్ డిజైన్ల తయారీలో ప్రభుత్వం పూర్తిగా దూరం పెట్టింది. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంటుపై ముఖ్యమంత్రి వద్ద నిర్వహించే సమావేశాలకు ఒకరిద్దరు ప్రభుత్వ సలహాదారులు, మరో ఇద్దరు ఐఏఎస్ అధికారులు, కన్సల్టెంటు ఏజెన్సీ ప్రతినిధులు తప్ప ఇతరులకు ప్రవేశం లేకుండా చేశారు. ఇటీవల జరిగిన సమావేశానికి ఆర్‌అండ్‌బీ ఇంజినీరింగ్ అధికారులు వెళ్లినప్పటికీ వారిని బయటనే ఉంచారు.

వారికి కనీసం ప్రాజెక్టు అలైన్‌మెంట్‌కు సంబంధించిన సమాచారం కూడా ఇవ్వలేదు. ఆర్‌అండ్‌బీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, హెచ్‌ఎండీఏ కమిషనర్‌ను మాత్రమే సమావేశానికి అనుమతించారు. రోడ్లు, భవనాల నిర్మాణం కోసమే ఏర్పాటు చేసుకున్న ఈ శాఖపట్ల ప్రభుత్వం ప్రదర్శిస్తున్న వైఖరి బహుషా చరిత్రలో ఎన్నడూ లేదంటే అతిశయోక్తి కాదు. ఇంజినీర్లు డిజైన్లు సిద్ధంచేస్తే, ఈఎన్‌సీ లేక చీఫ్ ఇంజినీర్ హోదాలో ఉండే అధికారి వాటిని ప్రభుత్వ పెద్దలకు వివరించడం ఆనవాయితీ. కానీ ఇక్కడ ఇందుకు పూర్తి భిన్నంగా జరిగింది. కన్సల్టెంట్లు తాము రూపొందించిన అలైన్‌మెంట్‌ను ప్రభుత్వ సలహాదారుల సమక్షంలో సీఎంకు వివరించారు. మనం సొంత ఇంటి నిర్మాణం కోసం నియమించుకున్న ఇంజినీర్లకు ఎలాగైతే సూచనలు చేస్తామో.. అదే ధంగా సీఎం కన్సల్టింగ్ ఏజెన్సీకి సూచనలు చేస్తున్నారని, ఎక్కడా ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లను భాగస్వాములను చేయడంలేదని చెప్తున్నారు. దీంతో ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారమా.. లేక ముఖ్యమంత్రి సొంత వ్యవహారమా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ట్రిపుల్ ఆర్ విషయంలో ప్రభుత్వం పాటిస్తున్న ఈ గోప్యత అనేక సందేహాలకు తావిస్తున్నది. దీని వెనుక పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ ప్రయోజనాలు దాగి ఉన్నాయన్న ఆరోపణలకు బలం చేకూరుతున్నది.

మమ్మల్ని రానివ్వకపోవడం మంచి పరిణామం

తమను ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టులో భాగస్వాములను చేయకపోవడమే మంచిదని కొందరు ఆర్‌అండ్‌బీ అధికారులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం చెప్పున్న విధంగా చేసుకుంటూపోతే ప్రజలనుంచి వ్యతిరేకత రావడమే కాకుండా భవిష్యత్తులో తమ ఉద్యోగాలకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని అంటున్నారు. అలైన్‌మెంట్‌కు సంబంధించిన వివరాలు సోషల్ మీడియా ద్వారానే తమకు తెలిసిందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం నియమించిన కమిటీలో కూడా ఎవరున్నారో తమకు సమాచారం లేదని తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం అలైన్‌మెంట్‌ను ఖరారుచేసి తమకు ఏదైనా టాస్క్ అప్పగిస్తే దాన్ని పూర్తిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్తున్నారు.

ఔటర్‌ను జ్ఞప్తికి తెస్తున్న ట్రిపుల్ ఆర్

ప్రస్తుతం ట్రిపుల్ ఆర్ విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరి గతంలో ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణం సందర్భంగా జరిగిన అక్రమాలను జ్ఞప్తికి తెస్తున్నది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిర్మించిన ఔటర్ రింగురోడ్డు.. పెద్దల ప్రయోజనాల కోసం అష్టవంకరలు తిరిగిన విషయం ఇంకా చాలామందికి గుర్తుండే ఉంటుంది. ఇందులో పెద్ద సంఖ్యలో రైతులు నష్టపోగా, భూములు కొనుగోలు చేసుకున్న పెద్దలు మాత్రం రాత్రికి రాత్రే వందల కోట్లకు పడగలెత్తారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ట్రిపుల్ ఆర్‌ను తమ అనుయాయుల రియల్ ఎస్టేట్ దందా కోసం ఓ గొప్ప అవకాశంగా మలుచుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్టు పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగం ఎలైన్‌మెంట్‌కు తుదిరూపం ఇచ్చినట్టు ప్రచారం జరుగుతున్నప్పటికీ ఇంకా అనేక మార్పులు, చేర్పులు జరగాల్సి ఉందని సాక్షాత్తూ అధికారవర్గాలే చెప్తున్నాయి. అది ఇప్పట్లో పూర్తయ్యే అవకాశం లేదని, ప్రభుత్వ ఆలోచనలు, క్షేత్రస్థాయిలో పరిస్థితులు బేరీజు వేసుకొని అలైన్‌మెంట్‌ను ఖరారు చేయాల్సి ఉంటుందని అంటున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కమిటీ నివేదిక ఇస్తుందని, అనంతరం మార్పులు చేర్పులు చేసి అలైన్‌మెంట్‌కు తుదిరూపం ఇస్తారని అంటున్నారు. అలైన్‌మెంట్ విషయంలో ప్రభుత్వం ఇస్తున్న లీకులతో రైతులు అందోళనలో ఉండగా, రియల్టర్లు మాత్రం అవకాశాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు.

శుద్ధపూసలైతే సీబీఐ విచారణ కోరండి

- రీజినల్ రింగ్ రోడ్డుపై కాంగ్రెస్ నేతలకు అవగాహన లేదు
- అలైన్‌మెంట్ మార్పుపై నా ప్రశ్నలకు సూటిగా సమాధానాలు చెప్పండి
- మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం అలైన్‌మెంట్‌లో ఎలాంటి మార్పులు జరగపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి తప్పులు చేయకుంటే సీబీఐ విచారణ కోరాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 'నవ్వి పోదురుగాక నాకేంటి సిగ్గు' అన్నట్టు కాంగ్రెస్ నేతల తీరు ఉన్నదని ఎద్దేవా చేశారు. ట్రిపుల్‌ఆర్ అలైన్‌మెంట్ మార్పు వెనుక అరాచకాలు బయటపెట్టగానే కాంగ్రెస్ నాయకుల పరిస్థితి తేలుకుట్టిన దొంగలా అయిందని శనివారం ఆయన ఓ ప్రకటనలో ఎద్దేవా చేశారు. స్క్రిప్ట్ ప్రకారం ప్రెస్‌మీట్ పెట్టి తనను విమర్శించిన కాంగ్రెస్ నేతలకు ట్రిపుల్‌ఆర్ మీద కనీస అవగాహన లేదంటూ విమర్శించారు. ట్రిపుల్ ఆర్ ప్రతిపాదన ఎవరు చేశారు? ఎప్పుడు చేశారు ? కేంద్రం ఎప్పుడు ఒప్పుకున్నది? తెలియని వారి విమర్శలకు చింతిస్తున్నానని పేర్కొన్నారు. తమ హయాంలో ట్రిపుల్ ఆర్‌పై పదేండ్లలో ఏ పనీ జరగలేదనడం కాంగ్రెస్ నేతల అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఉత్తర భాగం అనుమతులు 2021లో కేసీఆర్ హయంలోనే వచ్చాయని, కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను భారత్‌మాల ఫేజ్-1లో చేర్చుతూ 2021 మార్చి 5న ఎన్‌హెచ్ఏఐ అనుమతి ఇచ్చిందని, 2021 డిసెంబర్ 6న అలైన్‌మెంట్ ఆమోదం లభించిందని గుర్తుచేశారు. సంవత్సరం 10 నెలల్లోనే భూ సేకరణ మొదలుపెట్టి 76 శాతం 3డీ పూర్తి చేశామని, పేదలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా భూ సేకరణ చేశామని తెలిపారు. 'కాంగ్రెస్‌నేతలు, వారి బంధువుల భూములు ఉన్నచోట అలైన్‌మెంట్ మారుస్తున్నారా? లేదా? అమాయక పేదలను బెదిరిస్తూ కబ్జా ఒప్పంద రద్దు పత్రాలు రాసుకుంటున్నారా లేదా?' అని ప్రశ్నించారు. కుందారం భూములను పేదల నుంచి లాక్కుంటున్న భూ భకాసురుల పక్షాన నిలబడి, కండ్లుండీ చూడలేక ఈ ప్రభుత్వం పేదల కడుపు కొడుతున్నదని విమర్శించారు. అలైన్‌మెంట్ మార్పులో కాంగ్రెస్ నేతల బాగోతాలను బీఆర్ఎస్ ఎప్పటికప్పుడు బయట పెడుతూనే ఉంటుందని మరోసారి స్పష్టం చేశారు.

ఇందిరమ్మ భూములకు కార్పొరేట్ చెర

మొదటిపేజీ తరువాయి...

సిటీ నిర్మిస్తామని కాంగ్రెస్ సర్కార్ ప్రకటించడంతో వాటిపై తెర వెనక రాజకీయ పెద్దలున్న ఓ కార్పొరేట్ కంపెనీ కన్నుపడింది. ఇంకేముంది! ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల భూములకు రెక్కలొచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఫోర్త్ అలియాస్ ఫ్యూచర్ సిటీ దరిమిలా కేవలం దాని పరిధిలోనే కాదు.. చుట్టుపక్కల 10-15 కిలోమీటర్ల పరిసరాల్లోనూ సర్కారు భూములకు రెక్కలొస్తున్నాయి. ఇక్కడే కాదు.. ఫోర్త్ సిటీతో పాటు చుట్టుపక్కల అనేక గ్రామాల్లో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన వందల ఎకరాల భూములు అనధికారికంగా చేతులు మారుతున్నాయి. కొన్ని రికార్డుల్లో పట్టాలుగా రూపాంతరం చెందుతుంటే మరికొన్ని స్టాంపు కాగితాలపై 99 ఏండ్ల లీజు ప్రాతిపదికన పెద్దలపరమవుతున్నాయి.

కలెక్టర్ ఆదేశించినా చెర వీడని భూములు

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధి మంఖాల్ గ్రామంలోని లావణి పట్టా భూములు నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ పరమవడం ఒక్క మంఖాల్‌లోనే కాదు.. చుట్టుపక్కల గ్రామాల్లోనూ పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. చివరికి కలెక్టర్ విచారణకు ఆదేశించినా నిరుపేదల భూములు చెర వీడటం లేదు. కొందరు పెద్దలు రంగంలోకి దిగి రైతులకు ఎకరానికి కోటి, కోటిన్నర చొప్పున ఒప్పందం చేసుకొని వారి నోరు మూయించారు. ఓవైపు సాంకేతికంగా అధికారిక విచారణ కొనసాగుతున్నా క్షేత్రస్థాయిలో భూములను సదరు కంపెనీ స్వాధీనం చేసుకొని చుట్టూ రేకుల ప్రహరీ సైతం నిర్మించింది. ఇందులో మరో కొసమెరుపు ఉన్నది. అదే మంటే.. రికార్డుల్లో కంటే రైతుల వద్ద అదనంగా 12 ఎకరాల వరకు భూమి ఉంటే తాజా బదలాయింపులో దాన్ని కూడా కలిపి రికార్డుల్లోకి ఎక్కించుకున్నారు. ఇక్కడ బహిరంగ మార్కెట్లో ఎకరా భూమి రూ.15-20 కోట్లకు పైమాటే. అంటే ఇది రూ.600 కోట్లకు పైగా విలువైన భూముల వ్యవహారన్నమాట!

మంఖాల్ పరిధిలోని సర్వేనంబర్లు 608, 609, 610లో వాస్తవానికి 47.37 ఎకరాల భూమి ఉన్నది. ఈ భూములను ఇందిరమ్మ కాలంలో అంటే 1970 దశకంలోనే గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబాలకు పంపిణీ చేశారు. వాస్తవానికి పదకొండు మంది రైతులకు 35.36 ఎకరాలు పంపిణీ చేశారు. క్షేత్రస్థాయిలో భూమి ఎక్కువ ఉండటంతో ఒక్కో రైతు అదనంగా కబ్జాలో ఉన్నారు. ఇలా రికార్డుల్లో కంటే వీరికి అదనంగా 12 ఎకరాల వరకు భూమి ఉన్నది. కాగా రెవెన్యూ రికార్డుల్లో 11మంది రైతుల పేరిట లావణి పట్టా భూములుగా నమోదవుతూ ఉన్నాయి. ఖాస్రా పహాణీ వంటి కీలక రికార్డుల్లోనూ ఖారీజ్ ఖాతా సర్కారీవిగానే నమోదయ్యాయి. వాస్తవానికి గ్రామంలో ఈ భూములను చామలబండ చెల్కలు అంటారు. వీటి పక్కనే మసీదుబండ చెల్కలు ఉన్నాయి. ఇవి దళిత రైతులకు ప్రభుత్వం పంపిణీ చేసిన భూములని గ్రామంలో ప్రతిఒక్కరికీ తెలుసు. దీంతో ధరణి రికార్డుల్లో కూడా తొలుత ఇవి లావణి పట్టా భూములుగానే నమోదయ్యాయి. ఆయా రైతుల నుంచి వారి వారసులకు కూడా ఈ భూముల బదలాయింపు (ఫౌతి) జరిగింది. ఈ భూములకు సమీపంలోనే ఔటర్ రింగు రోడ్డు ఉన్నది. ఇక్కడే పోలీస్ క్వార్టర్స్ కోసం భూమిని కేటాయించారు. ఆ క్వార్టర్స్ సొకర్యార్థం వంద ఫీట్ల రహదారి నిర్మించారు. ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుంచి నేరుగా వంద ఫీట్ల రోడ్డు మీదుగా భూముల్లోకి వెళ్లే వెసులుబాటు ఉండటంతో వీటికి భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో భూముల రికార్డులు ఒక్కసారిగా తారుమారయ్యాయి. రాత్రికి రాత్రే ఇవి పట్టా భూములుగా మారిపోయాయి.

కొన్ని నెలల కిందట వెలుగులోకి..

మంఖాల్‌లోని లావణి పట్టా భూములు పట్టా భూములుగా మారాయని కొన్ని నెలల కిందట వెలుగులోకి వచ్చింది. ఇలా వెలుగులోకి రావడం కూడా వ్యూహం ప్రకారమేనని తెలుస్తున్నది. లావణి పట్టా భూములు పట్టాగా మారాయన్న ప్రచారంతో పాటు వాటికి సంబంధించిన రికార్డులేవీ లేవు. అన్ని గల్లంతయ్యాయని ప్రచారం జరుగుతున్నది. అధికారికవర్గాల్లోనూ ఇదేరీతన ప్రచారం చేశారు. సేత్వారీతో పాటు కొన్ని సంవత్సరాల రికార్డుల్లో పట్టా భూమిగా నమోదైందని, దీన్ని ఆసరా చేసుకొనే ఇలా పట్టాగా బదలాయించారని ప్రచారమైంది. ఈ నేపథ్యంలో రంగారెడ్డి కలెక్టర్ శశాంక దీనిపై విచారణకు ఆదేశించగా కొందరు అధికారులు కొంత కాలం విచారణ చేశారు. కానీ ఇప్పటివరకు ఆ ఫలితమేమిటో బయటికి రాలేదు. విచారణ సారాంశమే ఇప్పటివరకు వెల్లడించలేదని ఓ అధికారి తెలిపారు. విచారణలో భాగంగా ప్రచారంలో ఉన్న విషయాలనే నమోదు చేసినట్టు సమాచారం. అధికారులు కూడా కొన్నేండ్ల రికార్డుల్లో పట్టా భూమిగా ఉన్నదని, దీని ఆధారంగానే బదలాయింపు జరిగిందని, అసలు రికార్డులే లేకుండా చేశారని చెప్తున్నారు. కానీ 'నమస్తే తెలంగాణ' మహేశ్వరం తాహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి సంప్రదించగా మూడు సర్వేనంబర్లకు సంబంధించిన రికార్డులు లభ్యమయ్యాయి.

భూముల చుట్టూ కార్పొరేట్ కంపెనీ వేసిన రేకుల ప్రహరీ

విచారణ పూర్తి కాలేదు: కలెక్టర్ శశాంక

మంఖాల్‌లో మూడు సర్వేనంబర్లలోని భూముల అంశంపై రంగారెడ్డి కలెక్టర్ శశాంకను 'నమస్తే తెలంగాణ' సంప్రదించగా దానిపై విచారణ కొనసాగుతున్నదని తెలిపారు. మరోవైపు సదరు వ్యక్తులు భూములను స్వాధీనం చేసుకుని, రేకుల ప్రహరీ నిర్మించారని చెప్పగా ప్రభుత్వ భూమి అని విచారణలో తేలితే ప్రహరీని తొలగిస్తామని చెప్పారు.

గందరగోళంగా బదలాయింపు

మంఖాల్‌లోని 608, 609, 610 సర్వేనంబర్లలోని భూములను లావణి పట్టా నుంచి పట్టాగా బదలాయించడం వ్యూహాత్మకమో? లేదా హడావుడో? గాని ప్రక్రియ అంతా గందరగోళంగా ఉన్నది. ప్రస్తుతం ధరణి వెబ్‌సైట్‌లో ఈ మూడు సర్వేనంబర్లలోని వివరాలు పరిశీలిస్తే..

- మూడు సర్వేనంబర్లలో 47.37 ఎకరాల భూమిని 13 ఖాతాల్లోకి బదలాయించారు. వాస్తవానికి రెవెన్యూ రికార్డుల్లో 35.36 ఎకరాల భూమి మాత్రమే ఉన్నది. క్షేత్రస్థాయిలో రైతులకు అదనంగా 12 ఎకరాలు కూడా ఉండటంతో పనిలో పనిగా ఆ భూమిని కూడా రికార్డుల్లో నమోదు చేశారు.
- 608లో 11 బై నంబర్లతో ఏడు ఖాతాలున్నాయి. కానీ ఈసీలు పరిశీలిస్తే 12 బై నంబర్లు, వాటిల్లో కొన్ని ఖాతాల్లో ఉన్నవాటికి భిన్నంగా ఉన్నాయి. 609 సర్వేనంబర్‌లో సుమారు ఐదు ఖాతాల్లో 23 బై నంబర్లు ఉన్నాయి. ఈసీల్లో ఏకంగా 36 బై నంబర్లు కనిపిస్తున్నాయి. 610 సర్వేనంబర్‌లో మరో ఐదు ఖాతాల్లో మూడు సర్వేనంబర్లలో 14 బై నంబర్లు ఉంటే ఈసీలో 19 బై నంబర్లు ఉన్నాయి. ఇలా మూడు సర్వేనంబర్లలో 13 ఖాతాలపై ల్యాండ్ డిటెయిల్స్‌లో 48 బై నంబర్లు ఉంటే ఈసీల్లో ఏకంగా 67 బై నంబర్లు ఉన్నాయి.
- ధరణిలో ఈ మూడు సర్వేనంబర్లలోని వివరాల్లో కేవలం 6.27 ఎకరాలకు సంబంధించిన భూ యజమానుల వివరాలే కనిపిస్తున్నాయి. మిగిలిన విస్తీర్ణంలోని వివరాలన్నింటిలోనూ సిటిజన్ పోర్టల్‌లో ఇచ్చిన అవకాశం మేరకు భూ యజమానుల వివరాలను గోప్యంగా ఉంచారు.
- ఈసీ పరిశీలనలో మాత్రం ప్రధానంగా వీఆర్‌కే డెవలపర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ పేరిట రిజిస్ట్రేషన్లు జరిగినట్టు కనిపిస్తున్నది.



నిషేధిత జాబితాలో 608/5 కింద 2 ఎకరాలు ప్రభుత్వ భూమిగా నమోదైనట్టు రికార్డు

మూడు సర్వేనంబర్లలో లావణి పట్టాదారుల వివరాలు ఇవీ..

సర్వేనంబరు	మొత్తం విస్తీర్ణం	రికార్డుల్లో ఉన్న రైతుల పేర్లు
608/1	6-00	శర్పుగళ్ల బాబయ్య-2.00, శర్పుగళ్ల చిన బాబయ్య - 2.00, శర్పుగళ్ల పోచయ్య-2.00
608/2	4-37	నాశిగాని జంగయ్య - 4.37
609/1	1-13	నాశిగాని జంగయ్య - 1.13
609/2	5-39	శివగళ్ల చౌడయ్య - 5.39
609/3	6-00	రాగమళ్ల జంగయ్య - 3.00, రాగమళ్ల బాలయ్య-3.00
610/1	5-33	శివగండ్ల బావయ్య - 5.33
610/2	5-34	శివగళ్ల నర్సయ్య - 2.37, ఎల్లయ్య - 2.37

అందులో మూడు సర్వేనంబర్ల భూములు లావణి పట్టాగానే ఉన్నాయి. గ్రామంలో ఎవరిని అడిగినా ఇందిరమ్మ కాలంలో ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూములేనని చెప్పారు. రికార్డులను పరిశీలిస్తే సేత్వారీలో ఖారీజ్ ఖాతా సర్కారీగానే ఉన్నది. 1954-55లో సర్కారీగానే నమోదై ఉన్నది. 1980, 90,2000 ఇలా పలు దశకాల్లోని పలు సంవత్సరాల రికార్డులను చూసినా లావణి పట్టాగానే ఉన్నది. కాకపోతే కొన్నేండ్లు రికార్డుల్లో ఒకోచోట పట్టాగా రాశారు. ఉదాహరణకు 608/1 లావణి పట్టాగా రాసి, 608/2 పట్టాగా రాశారు. దీనిపై ఓ తహసీల్దార్‌ను సంప్రదించగా రెవెన్యూ రికార్డుల నమోదు సమయంలో వీఆర్వోలు నిర్లక్ష్యంగా లావణి పట్టా అని రాసే బదులు పట్టా అని రాసి వదిలేశారని, రాష్ట్రంలోని పలుచోట్ల కూడా ఇదే నిర్లక్ష్యం ఉన్నదని చెప్పారు. కానీ ఇక్కడ మాత్రం కేవలం దాన్ని ఆసరాగా చేసుకొని సర్కారు భూమిని పట్టాగా మార్చడం గమనార్హం.

ఆధారాలున్నా కాలయాపన ఎందుకో?

ఈ మూడు సర్వేనంబర్లలోని భూములు లావణి పట్టా అని రికార్డుల్లో స్పష్టంగా ఉన్నది. దీంతో పాటు క్షేత్రస్థాయిలో గ్రామసభ నిర్వహించి విచారణ చేసినా గ్రామంలోని వారంతా పూసగుచ్చినట్టు వివరాలు వెల్లడిస్తారు. ప్రధానంగా ఈ మూడు సర్వేనంబర్లలోని భూములు ప్రభుత్వానివే అనేందుకు బలమైన ఆధారం ఒకటి ఉంది. గతంలో 608/5 సర్వేనంబర్‌లోని రెండెకరాల భూమిని సదరు లావణి పట్టాదారు విక్రయించేందుకు ప్రయత్నించాడు. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఆ ప్రక్రియను నిలిపివేశారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయించేందుకు ప్రయత్నించినందున నిబంధనల మేరకు పీవోటీ కింద ఆ రెండెకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో మంఖాల్ లో పారిశుధ్య నిర్వహణలో భాగంగా డంపింగ్ యార్డుకు భూమి కావాలని అధికారులు అన్వేషించినపుడు పీవోటీ కింద తీసుకున్న ఈ రెండెకరాల భూమి తెరపైకి వచ్చింది. దాన్ని డంపింగ్ యార్డుకు కేటాయించారు. అయితే ఈ బదలాయింపు ప్రక్రియలో మాత్రం ఆ రెండెకరాలను వదిలేశారు. ఎందుకంటే.. మిగిలిన భూమికి యజమానులైన వారికి కోట్లు ఇచ్చి నోర్లు మూయించారు. కానీ ఈ రెండెకరాలను కూడా స్వాధీనం చేసుకుంటే గ్రామస్తులు డంపింగ్ యార్డుకు కేటాయించిన భూమిని ఎలా తీసుకుంటారంటూ గొడవ చేస్తే మిగిలిన పెద్ద విస్తీర్ణానికి ఎసరు పడుతుంది. అందుకే ఇప్పటికీ నిషేధిత జాబితాలో 608/5 కింద రెండెకరాలను ప్రభుత్వ భూమిగా నమోదు చేసి ఉంచారు. ఈ భూములు ప్రభుత్వానివే అనేందుకు లావణి పట్టాను పీవోటీ కింద స్వాధీనం చేసుకున్న సాక్ష్యం అధికారుల వద్దనే ఉన్నది. రికార్డుల్లో ఉన్న దాని కంటే అదనంగా 12 ఎకరాల రిజిస్ట్రేషన్లు జరిగినట్టు ధరణి వెబ్‌సైట్‌లో కనిపిస్తున్నది. ఈ కోణంలోనూ అధికారులకు ఇందులో ఏదో మతలబు ఉన్నదనేది స్పష్టంగా తెలుస్తున్నది. అయినా విచారణ పేరిట నెలల తరబడి కాలయాపన చేస్తుండటం, మరోవైపు భూమిలో సదరు కంపెనీ వ్యక్తులు కార్యకలాపాలు మొదలు పెట్టడం అనుమానాలకు తావిస్తున్నది.

విల్లాల నిర్మాణానికి స్కెచ్..

ఔటర్‌కు అతి సమీపంతో పాటు వంద ఫీట్ల రహదారి ఉండటంతో ఇక్కడ విల్లాలకు భారీ గిరాకీ ఉంటుందని భావిస్తున్నారు. అందుకే తెరవెనుక పెద్ద ఎత్తున చేతులు మారినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా విచారణ కొనసాగుతున్నదని అధికారులు చెబుతుండగా నెలల తరబడి విచారణ ఏమిటనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు విచారణ కొనసాగుతుండగానే సదరు కంపెనీ వ్యక్తులు భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ రేకుల ప్రహరీ నిర్మించారు. రక్షణగా కొందరు వ్యక్తులను అక్కడ నియమించి, ఎవరినీ లోపలికి అనుమతించడంలేదు. ప్రస్తుతం ఈ భూములను వ్యవసాయేతరంగా మార్చేందుకు నాలా కింద దరఖాస్తు చేసుకున్నారు. ఆ ప్రక్రియ పురోగతిలో ఉన్నట్టు ధరణిలోనే చూపిస్తున్నది.

నోట్ల కట్టలతో నోర్లు మూయించి!

ముందుగా ఈ భూ రికార్డుల బదలాయింపు రైతులకు తెలియకుండానే జరిగినట్టు తెలిసింది. విషయం బయటికి పొక్కగానే సంబంధిత రైతులు పలువురు రాజకీయ నేతలను సంప్రదించారు. అనంతరం తెరవెనుక ఏం జరిగిందో గాని.. కొందరు బడా వ్యక్తులు రంగంలోకి దిగి రైతులను బుజ్జగించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బహిరంగ మార్కెట్లో ఇదేచోట పట్టా భూములు ఉంటే ఎకరా రూ.15-20 కోట్లకు పైగా ధర పలుకుతుందని తెలిసింది. కాకపోతే ఇవి సర్కార్‌వి కావడం, పైగా రికార్డులు మారిపోవడంతో న్యాయపరంగా పోరాడి సాధించేదే మీలేదని రైతులకు చెప్పినట్టు తెలిసింది. ఇప్పుడు రికార్డులు మారినందున ఏమీ చేయలేరని, డబ్బు తీసుకొని కాగితం రాసివ్వాలని సూచించినట్టు సమాచారం. దీంతో రైతులు కూడా కోట్లల్లో డబ్బులు వస్తున్నాయనే ఉద్దేశంతో మిన్నకుండినట్టు సమాచారం. ఔటర్ నుంచి నేరుగా వంద ఫీట్ల రహదారి భూముల వరకు వెళుతుంది. ఈ క్రమంలో రోడ్డుకు సమీపంలో ఉన్న భూముల వారికి ఎకరాకు రూ.2 కోట్ల వరకు, లోపల ఉన్న వారికి కోటి, కోటిన్నర వరకు చెల్లించినట్టు తెలిసింది. ఇంత పెద్ద మొత్తంలో చెల్లించేందుకు కారణం కూడా ఉన్నదని ఓ వ్యక్తి తెలిపారు. బదలాయింపుల్లో భాగంగా రికార్డుల్లో అంటే రైతు పాస్ పుస్తకంలో ఎంత విస్తీర్ణం ఉన్నదో అంతమేరకే డబ్బులు చెల్లించారని, కానీ అదనంగా 12 ఎకరాల వరకు రికార్డులు, క్షేత్రస్థాయిలో వస్తున్నందున రైతులకు కోట్లల్లో ముట్టజెప్పారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును
మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439
DOCTOR'S SPECIAL

వధువు కావలెను
★రెడ్డి:28 Yrs, 6 Ft, MBBS, MD, Doctor, 50 Cr. ప్రాపర్టీ వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★మున్నూరు కాపు:29 Yrs, 5'9", MBBS, MS, Doctor గల వరుడికి వధువు కావలెను. 9248064777
★కాపు:30 Yrs, 5'8", MBBS, MS, Doctor గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★పద్మశాలి: 33 Yrs, 5'6", MBBS, MD, Govt. Doctor, 80,000/- PM గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★ముదిరాజ్: 30 Yrs, 5'9", MBBS, MS, Doctor గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444
★విశ్వబ్రాహ్మిణ్: 33 Yrs, 5'5", MBBS, MD, Doctor గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★యాదవ: 29 Yrs, 6'1", MBBS MD, Doctor గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★వైశ్యా:29 Yrs, 5'10", MBBS, MD Doctor గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★II Match-మాదిగ: 36 Yrs, 5'9", MBBS, MD, Govt. Doctor గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★II Match-CASTE NO BAR: 34 Yrs, 5'11", MBBS, DNB, Doctor, 2.7 Lakhs P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను
★రెడ్డి:27 Yrs, 5'6", MBBS, House Surgeon, Doctor, 300 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి:29 Yrs, 5'3", MBBS MD, Doctor, 5 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
★కాపు:26 Yrs, 5'4", MBBS, MD, Gynacologist, 5 Cr. ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★మున్నూరుకాప